అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ అన్నారు. టంగుటూరు పంచాయతీ కార్యాలయంలో శనివారం స్మార్టు రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా మరిన్ని ప్రయోజనాలు లబ్ధిదారులకు కలుగుతాయని తహశీల్దార్ జి ఆంజనేయులు అన్నారు. ఒక క్యూఆర్ కోడ్‌తో అనుసంధానం చేసిన సమాచారంతో సమగ్ర సమాచారంతో కూడిన ఈ కార్డు లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం జయంతిబాబు అన్నారు. శనివారం నుంచి ప్రతి రేషన్ దుకాణాల్లో సంబంధిత వార్డు సచివాలయ ఉద్యోగు లతో ప్రతి ఒక్కరికి రేషను కార్డులు అందజేస్తామని టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత తెలిపారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కామని విజయకుమార్, రేషను కార్డు లబ్ధిదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో..

స్మార్టు రేషను కార్డులతో నిత్యావసర సరుకులు అందరికి అందుతాయని జరుగుమల్లి తహశీల్‌దార్ పి మురళీ తెలిపారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్మార్టు రేషను కార్డులను తహశీల్దార్ శనివారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జారీ చేస్తున్న స్మార్ట్ రైస్ కార్డులోని క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలు తెలుసుకునే విధానం, స్మార్ట్ ప్రైస్ కార్డు యొక్క ప్రత్యేక ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమం లో జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, జరుగుమల్లి సొసైటీ అధ్యక్షులు నలమోతు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ ప్రసన్నేశ్వరి, ఆర్ఐ ప్రసూన, నాయకులు దగ్గుమాటి సుబ్బారెడ్డి, కొండూరి బలరామిరెడ్డి, పాతూరి కోటేశ్వరరావు, దావగూడూరు మాజీ సర్పంచి చదలవాడ బ్రహ్మేంద్ర, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కంభం రూరల్: కంభం పట్టణంలోని రామాలయం వీధి, గచ్చు కాలువ, తిప్ప ప్రాంతాల్లో శనివారం ఉదయం గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ పూనూరు భూపాల్ రెడ్డి, వైస్ చైర్మెన్ తోట మహాలక్ష్మి, సొసైటీ బ్యాంక్ చైర్మెన్ కేతం శ్రీను, మండల తహశీల్దార్ కిరణ్, పట్టణ అధ్యక్షులు ఓబులరెడ్డి మాధవరావు, తోట శ్రీను, ఎన్టీఆర్ గౌస్, జనసేన అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్, నాయకులు లంకా నరసింహారావు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: గిద్దలూరు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను జిల్లాల వారిగా కార్డుదారులకు అందజేశారు. ముండ్లపాడు గ్రామంలో జడ్పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ చైర్మను బైలడుగు బాలయ్య, గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్గాల సుబ్బారెడ్డి ఇంటింటికీ తిరిగి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రేషన్ డీలర్లు, సంబంధిత గ్రామ అధికారులు పాల్గొన్నారు.



టంగుటూరు: కొణిజేడులో స్మార్టు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న గోపి

పొదిలి: స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా మరిన్ని ప్రయోజనాలు లబ్ధిదారులకు కలుగుతాయని తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి అన్నారు. పౌరసరఫరాల వ్యవస్థలో ఉన్న లోపాలు సరిదిద్దుతూ లబ్ధిదారులకు మరింత సేవలు అందించేందుకు వీలుగా స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టిందన్నారు. పొదిలి ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంసా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల, పట్టణ టిడిపి కన్వీనర్‌లు దొర్నాల అంజిరెడ్డి, ముల్లా కుర్దుష్, టీడీపీ నాయకులు శామంతపూడి నాగేశ్వరరావు, ఆవులూరు ఎలమంద, కాటూరి శ్రీనివాసులు, గౌస్ బాషా, మేడా చిన సుబ్బారావు, బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్, జనసేన నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగమల్లికార్జున, టిడిపి నాయకులు షేక్ మహబూబ్, జనసేన కన్వీనర్ మురళి, లక్ష్మయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, దేశ్ నాగేంద్రబాబు, శేషాద్రి, వెంకటేశ్వరరెడ్డి, తంగిరాల చెన్నారెడ్డి, ఈదర మల్లయ్య, టిడిపి నాయకులు వీఆర్వోలు, పలువురు పాల్గొన్నారు.

తర్లుపాడు: నిత్యావసర సరుకులు పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని తహశీల్దార్ కేకే కిషోర్ కుమార్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెవెన్యూ అధికారులు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు హాజరై బిపిఎల్ కుటుంబాలకు కొత్తగా ఇచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు షరీఫ్, మస్తానయ్య, మల్లికార్జున, మస్తాన్‌వలి, ఖాసింవలి, టీడీపీ నాయకులు కంచర్ల కాశయ్య, ఈర్ల వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు, కందుల చిట్టిబాబు, ఉడుముల రామిరెడ్డి, గౌతగట్ల సుబ్బయ్య, షేక్ ఖాసింవలి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, టిడిపి, జనసేన, కార్యకర్తలు, మండలంలోని లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొండపి: రేషన్ పంపిణీలో అక్రమాలను అరికట్టడానికే స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ శీలం శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ జి రామయ్య చౌదరి అన్నారు. శనివారం కొండపిలో కుమ్మరిపాలెం, కట్టవారిపాలెం లోని రేషన్ దుకాణంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వసంతరాయుడు, చెరువు అధ్యక్షులు మానికొండ వెంకటేశ్వర్లు, ఆరికట్ల వెంకట్రావు, నేటి రవికుమార్, మండలంలోని నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్ధవీడు: గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు, అర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, మండల తహశీల్దార్ సిహెచ్ నాగార్జునరెడ్డి, కోటపాటి వెంకటేశ్వర రెడ్డి, గుడిసె పిచ్చిరెడ్డి, కర్లం కాశయ్య, కరిముల్లా, ప్రసాదు, గ్రామ కార్యకర్తలు పాల్గొని స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు.

నీటి కుంటలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం గడికోట గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ (15 సం) శనివారం తుమ్మలపల్లి గ్రామ సమీపమున గేదెలు మేపుకుంటు పరిసర ప్రాంతములో గల నీటికుంటలో కాళ్ల చేతులు శుభ్రం చేసుకోవటానికి వెళ్ళి ప్రమాదవశాత్తు కుంటలో పడి మతి చెందారు.ఎదిగొచ్చిన కొడుకు మతి తో బాలుడి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. జరిగిన సంఘటనపై గిద్దలూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన బాలుడు

అంబేద్కర్ విగ్రహం దగ్ధంపై నిరసన

ప్రజాశక్తి సంతనూతలపాడు

రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా, వెదురు కుప్పం మండలంలోని దేవళంకోట గ్రామంలో నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ పోసి దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ, అదేవిధంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ జడ్జి అయినటువంటి బిఆర్ గవాయ్‌పై మతోన్మాదులు చెప్పు విసరడాన్ని నిరసిస్తూ శనివారం రాత్రి సంతనూతలపాడులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామ పురవీధుల్లో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీని నిర్వహించారు. దాసరి ప్రకాశం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మార్పూడి పాపారావు, మార్పూడి రామాంజనేయులు, మార్పూడి మధు, మార్పూడి రామాంజి, బల్లికురవ అనిల్, గోగులమూడి పద్మ, దర్శి ప్రేమ్ చంద్, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కంపెనీని పరిశీలించిన మంత్రి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం కలికివాయి గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి మీద ఉన్న బెల్లం కోటయ్య పొగాకు కంపెనీని శనివారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అక్కడ ఉన్న పోలీసులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం రాత్రి ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరగటం దురదృష్టకరమని ఆస్తి నష్టం జరిగినప్పటికీ ప్రాణ నష్టం జరగకపోవడం చాలా మంచిదన్నారు. జరిగిన నష్టంపై పారిశ్రామికవేత్త బెల్లం జయంతిబాబు ద్వారా అడిగి తెలుసుకున్నారు. జిపిఐ కంపెనీ జనరల్ మేనేజర్ ఎం ప్రభాకర్ రావుతో మాట్లాడి నష్టం వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సిఐ సిహెచ్ హజరత్తయ్య ఎస్ఐ బి మహేంద్ర, వి నాగమల్లేశ్వరరావు బి మహేంద్ర తదితరులు ఉన్నారు



మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండల కేంద్రమైన పుల్లల చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-1993 సంవత్సరం లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. పూర్వ విద్యార్థులు ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. తాము పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు ఆనాడు చదువు నేర్పిన పూర్వ గురువులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పూర్వ గురువులు జాకబ్ జాన్, అల్లూరి రెడ్డి, రామసుబ్బారెడ్డి, రత్నరాజులను పూర్వవిద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు వై శ్రీనివాసరెడ్డిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

మహిళలు ఉద్యమాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మహిళల హక్కుల సాధన కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర 16వ మహాసభలు అనంతపురంలో ఈ నెల 13,14,15 తేదీలలో జరుగు తున్న సందర్భంగా సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్‌లో శనివారం ఐద్వా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు కె బుజ్జి , మహిళలు కె లత, కె అనిత, కే చిట్టెమ్మ, కె జ్యోతి, వెంకటేశ్వరమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

కూలిన మట్టి మిద్దె

ప్రజాశక్తి-గిద్దలూరు: పట్టణంలోని కుమ్మరి వీధిలో శనివారం తెల్లవారుజామున మట్టి మిద్దె కూలింది. ఇటీవల వరుసగా కురిసిన వర్షాల కారణంగా పాత మట్టి మీద పూర్తిగా నానిపోవడంతో ఒక్కసారిగా మిద్దె కుప్ప కూలింది. మిద్దె యజమానురాలు పల్లె నాగలక్ష్మమ్మ ఇంట్లోని పంచలో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో మిద్దె కూలడంతో ప్రాణభయంతో బయటికి వచ్చారు. ఇంట్లో ఉన్న వస్తువులు, వంట పాత్రలు మొత్తం నాశనమయ్యాయి. రోజువారీ కూలీ అయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు.

చిన్న మొత్తాల పొదుపుతో ఆర్థిక పరిపుష్టి

ప్రజాశక్తి-మార్కాపురం: వ్యక్తి జీవితం పూర్తిగా డబ్బుతో ముడిపడి ఉన్న ఈ కాలంలో ధనాన్ని పొదుపు చేసుకునే విధానాలు మదుపు చేసే మార్గాలు విద్యార్థులు తప్పకుండా అన్వేషించాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆర్థిక రంగ నిపుణులు డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



సీఎం సహాయనిధి అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సీఎం సహాయ నిధి అందజేత


ప్రజాశక్తి - వేమూరు

మండలానికి చెందిన 16 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి మంజూరైన నిధులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదగా అందజేశారు. మొత్తం రూ.7,57,736 విలువైన చెక్కులు అందజేశారు.

వేడుకల్లో టిడిపి ఇన్‌ఛార్జి లక్ష్మి

ప్రజాశక్తి - దర్శి

నిచ్చ తాంబూల వేడుకల్లో టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత సాగర్ పట్టణంలోని అద్దంకి రోడ్డులో గల శ్రీ పద్మావతి కల్యాణ మండపం నందు టిడిపి నాయకులు మురుకుండ్ల సింగయ్య, వెంకట రజిని కుమార్తె నిశ్చయ తాంబూలాల వేడుకకు హాజరై నూతన వధూవరులు వీర మణికంఠ, రోహిణి ప్రసన్నను ఆశీర్వాదించారు. కార్యక్రమంలో దర్శి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు ఉన్నారు.



రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయిన చీరాల ఆర్టీసీ బస్సు

రోడ్డుకు అడ్డంగా నిలిచిన బస్సు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదలలో యద్దనపూడి, మార్టూరు ఆర్ అండ్ బి రోడ్డుపై చీరాల డిపోకు చెందిన చీరాల, మార్టూరు తిరిగే ఆర్టిసి బస్సు ఇరుక్కు పోయింది. శనివారం ఉదయం నీళ్ళ బాటిళ్ళతో వెళుతున్న ఆటో ఇరక్కు పోయింది. సుమారు నెల రోజులుకుపైనే ఈ రోడ్డులో గుంతలు లోతు ఎక్కువై నీళ్ళు నిలిచి ఉంటున్నాయి. గుంతల మయమైన రోడ్డును పట్టించుకున్న నాదుడు లేడని గ్రామస్తులు ఆవేదనగా వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పూర్తిగా అధ్వానంగా ఉందని గ్రామానికి చెందిన తిరునవల్లి సత్యనారాయణ అన్నారు. తమ ఇళ్ళ ముందుగా కంకర, యర్రమట్టి గ్రానైట్ లోళ్ళతో వెళ్ళే టిపర్లు అధికంగా తిరగడం వల్ల ఈ పరిస్థితి ఎక్కువైందని చెప్పాడు.

పాల ట్యాంకర్, కారు ఢీ

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి –రేణింగివరం రోడ్డులోని జార్లపాలెం సమీపంలో పాల ట్యాంకర్, కారు ఢీ కొన్నాయి. రేణింగివరం నుండి అద్దంకి వస్తున్న కారు, కనిగిరి నుండి వడ్లమూడి వెళ్తున్న పాల ట్యాంకర్ ఎదురెదురుగా ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న వంశీ, భాను, వర్షకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వాహనంలో ఒంగోలు తరలించారు. బోల్తాపడిన పాల ట్యాంకర్లో 10వేల లీటర్ల పాలు రోడ్డు పాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కల్తీ కల్లు తయారు చేస్తే చర్యలు

ప్రజాశక్తి - నగరం

కల్తీ కల్లు, అమ్మడం, తయారు చేయడం నేరమని ఎక్సైజ్ సిఐ ఎం శ్రీరామప్రసాద్ అన్నారు. నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం మండలల్లోని టిసిఎస్, టిఎఫ్టి ప్రెసిడెంట్లు, మెంబెర్స్ తో సమావేశం నిర్వహించారు. రికార్డులు రాయాలని చెప్పారు. ఎవరికి కేటాయించిన ప్రదేశంలోని చెట్ల నుండి వారు కల్లు గీయాలని ఆదేశించారు. ఎస్ఐ ఎ విజయలక్ష్మి మాట్లాడుతూ తాము శాంపిల్స్ తీస్తామని చెప్పారు. కల్తీ కలిసినట్లు తెలిస్తే వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. సమావేశంలో టిసిఎస్, టిఎఫ్టి లైసెన్సీలు, మెంబెర్స్, ప్రోహిబిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధికి కృషి : మంత్రి

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన గొట్టిపాటి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. విద్యార్థులు చదువు కొని ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. కొండమంజులూరులోని పిఎంశ్రీ జెడ్పి ఉన్నత పాఠశాలలో 365 మంది విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా బహుకరించారు. సెయిల్ సంస్థ సహకారంతో సైకిళ్లు పంపిణీ చేస్తున్న ట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను గందరగోళం చేసిందని అన్నారు. 12 వేల మంది విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి తగ్గారని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు 16వేల ఉపాధ్యా య పోస్టులు భర్తీ చేశామన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు రూ.కోటితో కొండ మీదకు తారు రోడ్డు, సైడ్ కాలువ నిర్మాణం చేపడతామని అన్నారు. సిఎస్ఆర్ కింద రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత మాట్లాడారు. బీసీ కాలనీలో ఉపాధి నిధులు రూ.50 లక్షలు, డిఎంఎఫ్ నిధులు రూ.15 లక్షలు కలిపి రూ.65 లక్షలతో నిర్మించిన ఏడు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ ఆయన ప్రారంభించారు. రాయితీతో కూడిన అగ్రికల్చర్ డ్రోన్ రైతులకు అందించారు. 57 మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కుల, ఎల్ఓసి పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల సహదేవుడు, బొప్పూడి నాగేశ్వరరావు, కొండ మంజులూరు సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు, అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి

ప్రజాశక్తి - చీరాల



నిందితుడు సూరిబాబు

వేటపాలెం మండలం అక్కాయపాలెం ఎస్టీ కాలనీలో నివసిస్తున్న ఏడేళ్ల బాలికపై అదే ప్రాంతానికి చెందిన సూరిబాబు (45) అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో మాయమాటలు చెప్పి బాలికను పక్కనే ఉన్న పాడుబడిన భవనానికి తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టి నట్లు బాలిక తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. తాము కూలి పనులకు బయటికి వెళ్లిన సమయంలో సూరిబాబు ఇలాంటి ఘటనకు పాల్పడ్డారని వాపో యారు. తమ బాలిక అనారోగ్యంతో ఏడుస్తూ ఉండడం తో ఏంటని దగ్గరికి తీసుకొని అడగడంతో ఏడుస్తూ విషయం వివరించిందని తెలిపారు. తమ ఇంటి వద్ద నివాసం ఉంటున్న సూరిబాబు ఇలాంటి ఘటనకు పాల్పడినట్లు నిర్ధారించుకొని నిందితుడుపై ఫిర్యాదు చేశామని అన్నారు. అనంతరం చిన్నారిని చికిత్స నిమి త్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఫిర్యాదు మేరకు ఈపురుపాలెం ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పోలీ సుల సమాచారం తెలుసుకున్న కామాంధుడు సూరి బాబు ఇంటి నుండి పరారయ్యాడు. బాలికకు వైద్య పరీక్షలు చేస్తున్నారు. చైల్డ్ లైన్, బాలల సంరక్షణ విభా గం ప్రతినిధులు ఆసుపత్రిలో బాలికను పరామర్శిం చారు. అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని స్థానికులు పేర్కొన్నారు.

సత్తా చాటిన డిజిపేట విద్యార్థులు

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్



బహుమతులు అందజేస్తున్న గ్రామ పెద్దలు

మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో డిజిపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సత్తా చాటి 4 ప్రథమ బహుమతులు, ఒక ద్వితీయ బహుమతి సాధించి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. అండర్ 17, 14 విభాగాల్లో బాల, బాలికలకు వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలు డిజిపేటలో నిర్వహించారు. అండర్ 17 బాలుర విభాగంలో వాలీబాల్ పోటీల్లో డిజిపేట, పెదరాజుపాలెం విద్యార్థులు, కబడ్డీలో పెద రాజుపాలెం, సిఎస్‌పురం కోకోలో, పెద రాజుపాలెం, సి నాగులవరం అండర్ 17 బాలికల విభాగంలో, కబడ్డీలో అరివేముల, సి నాగులవరం, కోకోలో సీనాగులవరం, కెజిబివి విద్యార్థులు, అండర్ 14 బాలుర విభాగం వాలీబాల్‌లో సిఎస్‌పురం శాంతినికేతన్, అరివేముల, కబడ్డీలో డిజిపేట, పెద రాజుపాలెం, కోకోలో పెదరాజుపాలెం, డిజిపేట, అండర్ 14 బాలికల విభాగం కబడ్డీలో డిజిపేట, అంబవరం, కోకోలో డిజి పేట, అంబవరం విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఎంఈఓ జె ప్రసాదరావు, హెచ్ఎంలు పీఎం రసూల్, ఓ వెంకటేశ్వర్లు, కె వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, గంజరపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గోదాసు జయ రాములు, పావలి తిరుపతయ్య, ఉర్లగంటి శ్రీనివాసులు, పావలి శ్రీహరి, మల్లికార్జున, షేక్ అబ్దుల్ ఖాదర్, ప్రసాద్, పిఈటిలు చంద్ర, షేక్ నాయబ్ రసూల్, ఈరి చందన, రాజు పాల్గొన్నారు.

బాలికల సాధికారత లక్ష్యాలపై అవగాహన

ప్రజాశక్తి - కనిగిరి

ఎపి సాంఘిక సంక్షేమ శాఖ సహకారంతో న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల వసతి గృహం నందు సంక్షేమ అధికారి కె చంద్ర కుమారి అధ్యక్షతన బాలికల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడారు. జయంతి, మంద్రు రమేష్ బాబు, గంధం శ్యామ్యూల్ పాల్గొన్నారు.

సిఎస్‌పురం రూరల్ : మండలంలోని ఆనికాలపల్లిలో జరిగిన కార్యక్రమంలో మునగలవారిపల్లి అంగన్వాడి కార్యకర్త షేక్ హసీనా, కిషోర్ పాల్గొన్నారు.

సిఎస్‌పురం : సిడిపిఓ షేక్ ఆశా బేగం అధ్యక్షతన బాలిక దినోత్సవం మండలంలోని చెర్లోపల్లిలో శనివారం నిర్వహించారు. టీడీపీ మాజీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, టాటా ట్రస్ట్ కో ఆర్డినేటర్ డి గోపి, గంధం దైవకటాక్షం, గంధం సామ్యూల్, రజిని, సరళారెడ్డి, కవిత, పెద్దక్క, భాగ్యలక్ష్మి, రవణమ్మ, మిల్కా, రమాదేవి, శైలజ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మార్టూరు : అంతర్జాతీయ బాలిక దినోత్సవం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, అంగనవాడీ కార్యకర్త జై దయమ్మ, ఫాతిమా, భారతి, హెచ్ఎం మెర్సీ, మహిళా పోలీసులు మాధురి, సుకన్య, శ్రీగౌరీ పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు పోటీలు శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజ్య లక్ష్మి, సుజాత విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎం పూర్ణ, భవాని, వి శ్యామలగౌరీ, సిహెచ్ ప్రభావతి, ఐసిడిఎస్ సిబ్బంది సౌభాగ్యం, సుబ్బలక్ష్మి, మేరీ, విజయలక్ష్మి, హేమలత, దేవరాణి, శివలక్ష్మి, అనూరాధ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

వెంకట్రావు చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని అడవిపాలెంకు చెందిన తెలుగుదేశం మండల అధ్యక్షులు గాడిపర్తి వెంకట్రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆయన నివాసానికి వెళ్లి వెంకటరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

మారెళ్ళలో కిడ్నీ రోగులు మృతి

ప్రజాశక్తి - పిసిపల్లి

మండలంలోని మారేళ్లకు చెందిన పడుచూరి మాల కొండయ్య (37) గత కొంతకాలంగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. కనిగిరి ప్రభుత్వ వైశాల్లో డయాలసిస్‌కు వెళ్లి అక్కడ డయాలసిస్ యంత్రం పనిచేయకపోవడంతో పరిస్థితి విషమంగా మారింది. దీంతో వైద్యుల సలహా మేరకు అత్యవసరంగా కావాలి వెళుతూ మార్గమధ్యంలో శనివారం వేకువజామున మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన షేక్ మస్తాన్, పరిమి వెంకటసుబ్బయ్య డయాలసిస్ చేయించుకుంటూ మృతి చెందారు. అంతకు నెల రోజులు ముందు సత్తెనపల్లి కోటేశ్వరావు మృతి చెందారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఫత్తేపురం సమీపంలో సంతమాగులూరు, బల్లికురవ రహదారిపై శనివారం స్కూటీపై వెలుతున్న వ్యక్తి ముందు వెలుతున్న ట్రాలీని తప్పించబోయి రోడ్డు దిగడంతో అదుపుతప్పి రోడ్డుపై పడ్డాడు. దీంతో వెనుకాలే వస్తున్న ఫోర్ వీల్ ఆటో ఢీ కొనడంతో తల పగిలి అక్కడ కక్కడే మృతి చెందాడు. మృతుడు నల్లపాడు గుంటూరు జిల్లా చల్లావారిపాలెం మండలం అంకిరెడ్డిపాలెంకు చెందిన మెట్ల రాజు (39)గా జేబులోని ఆధార్ కార్డును బట్టి గుర్తించారు. తన అత్తగారి ఊరైన బల్లికురవ మండలం కొప్పరపాలెంకు తన పిల్లలతో స్కూటీపై వచ్చాడు. పిల్లలను అత్తగారింటి వద్ద వదిలి తిరిగి స్వగ్రామం వెలుతుండగా ప్రమాదం చోటు చేసుకుందని ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని దామావారిపాలెంకు చెందిన మహేష్ వ్యక్తిగత పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో ఎదురుగా లారీ ఢీ కొనడంతో అతని కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భవాని సెంటర్లో సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు ట్రాఫిక్ చర్యలు చేపట్టారు.

ఏఐతో భావోద్వేగాల విశ్లేషణ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులకు ఎమోషనల్ డిటెక్షన్ యూజింగ్ ఏఐ అండ్ ఇట్స్ అప్లికేషన్స్‌పై నిపుణుల అభిప్రాయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సెమినార్‌లో వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ టి కిశోర్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ కె జగదీశ్ బాబు, కళాశాల కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు నిర్వాహకులను అభినందించారు.

వ్యవసాయ పరికరాల ధరల తగ్గింపు

ప్రజాశక్తి - ఇంకొల్లు

జీఎస్టీతో రైతులకు మేలని ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని రైతులకు లైవ్ ద్వారా వినిపించారు. జిఎస్‌టి తగ్గింపుతో వ్యవసాయ పనిముట్ల ధరలకు రైతులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. నాబార్డ్, సర్చ్ సంస్థ, ఇంకొల్లు సంరక్షణ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రధాని, వివిధ ప్రముఖుల సందేశాన్ని లైవ్ ద్వారా వినిపించారు. కార్యక్రమంలో ఎఫ్‌టిసి సెంటర్ ఎండి ఎం శ్రీనివాసరావు, కార్యదర్శి మంజుషా, బిఓడిలు బి శ్రీను, కె శివన్నారాయణ పాల్గొన్నారు.


వేడుకల్లో ఆమంచి కృష్ణమోహన్

పుట్టినరోజు వేడుకల్లో 'ఆమంచి'

ప్రజాశక్తి - వేటపాలెం

వేటపాలెంకు చెందిన ముంగర వెంకటేశ్వర్లు మనవరాలు తొలి పుట్టినరోజు వేడుకలకు మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. జాండ్రపేట లోని ఎల్‌వి కన్వెన్షన్ హాల్‌లో వేడుకలు నిర్వహించారు.

ఆహార భద్రతకు భరోసా 'కృషి యోజన'

ప్రజాశక్తి - పంగులూరు

దేశ ఆహార భద్రతకు భరోసాగా కృషి యోజన నిలుస్తుం దని జిల్లా ఎడి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మండలం లోని చందలూరులోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. మార్టూరు, అద్దంకి, పర్చూరు మండలాలకు చెందిన అధికారులు మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ మిషన్, జాతీయ ఆహార పంటలు, నూనె గింజ ల మిషన్ పథకాలు ఉన్నాయని తెలిపారు. ప్రకృతి ఎఒ కృష్ణమోహన్, మార్టూరు ఎడిఎ సుదర్శన్‌రాజు, పర్చూరు ఎఎ ప్రవీణ, ఎఒ వెంకటరామయ్య, అద్దంకి, కోరిసపాడు, పంగులూరు, మార్టూరు, బల్లికురవ, యద్దనపూడి, ఇంకొల్లు ఎఒలు, నాయకులు మురకొండ సుబ్బారావు, మాజీ జడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, ఎన్టీఆర్ రామలింగ స్వామి, బెల్లంకొండ శ్రీధర్, ఎంపీటీసీ వాసవి పాల్గొన్నారు.

దర్శి : స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో 'ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం' ప్రత్యేక్ష ప్రసారాన్ని కెవికె సమన్వయ కర్త డాక్టర్ జి రమేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కెవికె గృహ విజ్ఞాన శాత్రవేత్త టి మానస ప్రధాని హిందీ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువాదించారు. కార్యక్రమంలో కెవికె శాత్రవేత్తలు డాక్టర్ టి వేంకటేశ్వరరెడ్డి, టి మానస, ఎం రజని కుమారి, ఇన్‌చార్జి డిఎఒ వి సుభాషిణి, డిపిఎం ఎస్ సుచరిత, ఎడిఎ బాలాజి నాయక్, డాక్టర్ బసవయ్య, ఎఒ కె రాధ పాల్గొన్నారు.

ఏబీఎం ఆస్తుల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి - దొనకొండ

ఎబిఎం చర్చీ ఆస్తుల పరిరక్షణకు రానున్న రోజుల్లో అన్నీ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎబిఎం చర్చీల ఆస్తుల రాష్ట్ర పెద్దలు శిఖా జాన్‌జ్యోతి తెలి పారు. దొనకొండ పరిధిలోని బాప్టిస్టు పాస్టర్ల సమావేశం నిర్వహించారు. డిక్రీ హెూల్డర్స్ డి అనీల్‌రాజ్, డి సునీల్ రాజ్, శిఖా జాన్‌జ్యోతి పాల్గొని ఏబీఎం ఆస్తులకు సంబం దించిన విషయాలు వివరించారు. సీఎస్ 124/94 కేసులో మద్రాసు హైకోర్టు 2014 డిసెంబర్ 19న ఎబిఎం ఆస్తుల పై ఇచ్చిన తీర్పును ప్రాపర్టీల పూర్వపరాలు వివరించారు. దొనకొండ, దర్శిలోని ఎబిఎం చర్చి స్థలాలు కొన్నవాళ్ళు, ఆ స్థలాల్లో కట్టడాలు నిర్మించిన వారు ఖాళీ చేసి స్థలాలను ఎబిఎం సంస్థకు అప్పగించేలా మద్రాసు హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. 2000 సంవత్సరం జులై 25 తర్వాత అమ్మిన ఆస్థులు చెల్లవని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తీసుకోవా ల్సిన చర్యలు చర్చిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎబిఎం చర్చి ప్రసిడెంట్ ఎండీ సుధాకర్, సెక్రెటరీ ఎన్ సుధీర్ పాల్గొన్నారు.

పాకల, అరుణాచలంకు బస్సులు

ప్రజాశక్తి - కనిగిరి


డిఎం ఎస్ బేగం

కనిగిరి నుండి పాకల సముద్ర తీరానికి ప్రతి ఆదివారం ప్రత్యేక బస్సు సర్వీసు ప్రారంభించినట్లు డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం శనివారం తెలిపారు. ప్రతీ ఆదివారం ఉదయం కనిగిరి నుంచి బయలుదేరి పాకల వెళ్లి సాయంత్రం తిరిగి చేరుతుందని తెలిపారు. కనిగిరి నుండి అరుణాచలం పుణ్య క్షేత్రంనకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్తీక మాసంలో అక్టోబర్ 25, నవంబర్ 3, 8, 15 తేదీల్లో ప్రతి శనివారం కనిగిరి నుండి రాత్రి 9గంటలకు బయ లుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి దర్శించుకొని సోమవారం అరుణాచలం గిరి ప్రదక్షణ పూర్తి చేసుకొని తిరిగి కనిగిరికి మంగళవారం చేరుకుంటుందని తెలిపారు. రూ.2200 చార్జీ ఉంటుందని తెలిపారు. 96036 78818 సంప్రదించాలని కోరారు.

బీచ్ అభివృద్ధి వేగవంతం చేయాలి


మ్యాప్ పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి- చీరాల

రామాపురం బీచ్ వద్ద రూ.2.35కోట్ల వ్యయంతో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులు ఆదేశించారు. రామాపురం బీచ్ ప్రాంగణాన్ని ఆయన శనివారం సందర్శించారు. పనుల పురోగతిని పరిశీలించారు. పర్యాటక శాఖ జిల్లా అధికారి నాగిరెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ అనంత రాజు, చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చీరాల బీచ్‌కు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారు. తగిన సౌకర్యాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులుగా రూ.40లక్షలతో 20వేల లీటర్ల సామర్థ్యం గల త్రాగునీటి ఓహెచ్ఎస్ఆర్, పైపులైన్‌లు, రూ.30 లక్షలతో 20 డ్రెస్ చేంజ్ రూములు, రూ.10 లక్షలతో 20 ఓపెన్ షవర్ పాయింట్లు, రూ.30లక్షలతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ 10 యూనిట్ల, రూ.95లక్షలతో 20 బయో టాయిలెట్లు, రూ.30 లక్షలతో ఓడరేవు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఆయన వెంట చీరాల, వేటపాలెం తహశీల్దార్లు గోపికృష్ణ, గీత, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి కోట నాగయ్య పాల్గొన్నారు.

సాంకేతికతతో పారదర్శక పాలన


స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి - కనిగిరి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా చేరేలా సాంకేతికత వినియోగం అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, తహశీల్దార్లు ఎవి రవిశంకర్, ఉషారాణి, నాగుల్ మీరా, వాసుదేవరావు, ఎఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, షేక్ ఫిరోజ్, కొండ కృష్ణారెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వ ర్లు, నాగార్జున యాదవ్, షేక్ బారే మామ్ పాల్గొన్నారు.

కురిచేడు : పట్టణంలో స్మార్ట్ రేషన్ కార్డులను టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం పంపిణీ చేశారు. తహశీల్దారు రజనీకుమారి, ఆర్ఐ ప్రీతీ, ఎన్‌ఫోర్స్‌ట్ డిటి రాధాకృష్ణ, పిడతల నెమలియ్య, మాజీ అధ్యక్షులు కాట్రాజ్ నాగరాజు, మొగల్ మస్తాన్వలి, డాక్టర్ షేక్ సునీల్, టిడిపి అధ్యక్షులు మేడం నాగేశ్వరరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, గడ్డం బాలయ్య పాల్గొన్నారు.


కార్డులు అందజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

పిపిపికి వ్యతిరేకంగా వైసిపి సంతకాల సేకరణ


గోడప్రతిలు ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల సేకరణను మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి సూచన మేరకు స్థానిక వైసిపి కార్యాలయంలో శనివారం గోడ ప్రతులు ఆవిష్క రించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, నక్క వీరారెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, కాగిత సుధీర్ బాబు, గవిని కృష్ణమూర్తి, మరుప్రోలు ఏడుకొండలురెడ్డి, కర్లపాలెం అధ్యక్షులు ఎల్లావుల కొండలు, జోగి రాజా, ఇమ్మిడిశెట్టి శీను, అడే చందు, ఇనుగులూరు మాలాద్రి, మానం పాపారావు, బడుగు ప్రకాష్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కట్టించిన వైద్య కళాశాలలు కూటమి నాయకులకు కనపడటం లేదని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. కూటమి నేతలకు అంధులకు ఇచ్చే పెన్షన్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. పడమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అద్దేపల్లిలోని షాధిఖానా హాలులో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి మండల పరిశీలకులుగా పెరికిల పద్మారావును నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, ఎంపీటీసీ కౌతరపు పద్మావతి, వైసిపి నాయకులు సిరాజుద్దీన్, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.


పెరికల పద్మారావును అభినందిస్తున్న అశోక్ బాబు

రవిచంద్రకు టిడిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి - పామూరు

బైక్ ప్రమాదంలో గాయపడిన రవిచంద్రను టిడిపి నాయకులు శనివారం హాస్పటల్లో పరామర్శించారు. ఎఎంసి సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న రవిచంద్ర ఇటీవల పామూరు నుండి కనిగిరి వస్తుండగా చిలకపాడు వద్ద ఎన్‌హెచ్565 రహదారిపై బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. ఎఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు అమీర్ బాబు పరామర్శించారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

ఉల్లాస ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ పంపిణీ చేశారు. ఎంఇఒ కెవి శ్రీనివాస రావు అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర హాజరై విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులు అందించారు. శంఖవరప్పాడు విద్యార్థి తమ్మిశెట్టి భువనేశ్వరికి రూ.5వేలు, సర్టిఫికెట్, మెమొంటో, పట్టణంలోని ఎస్టి జోసెఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థి మద్దూరి కావ్యకు ద్వితీయ బహుమతిగా రూ.4వేలు, చక్రాయపాలెం విద్యార్థి మిడిదొడ్డి సుభాష్‌కు రూ.3వేలు అందించా రు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, దేవపాలన ఉన్నారు.


నిత్యావసర సరుకులు అందచేస్తున్న దృశ్యం

వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మానవత సేవా సంస్థ దేశాయిపేటలోని ఆనాథ వృద్ధ శరణాల యంలోని వృద్ధులకు సరుకులు పంపిణీ చేశారు. సబ్బులు, బ్రష్లు, పేస్టులు, దువ్వెనలు, కొబ్బరి నూనె వస్తువులు కలిగిన ఉన్న'కిట్ల'లను మానవత సంస్థ సభ్యులు బండారుపల్లి హేమంత్ కుమార్, ఎ నాగవీరభద్రాచారి 30 మంది అనాథ వృద్ధులకు అందజేశారు. వృద్ధులకు అన్నదానం చేశారు. అజు రమేష్, కె ప్రసాద, కట్టా కనమ కుమార్, మానవత సంస్థ కన్వీనర్ సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు, ఎస్ మల్లమంగారెడ్డి, ఎగరిహరరావు, వంగిపురప్పు, గరిహర ప్రసాద్, వి శివ నాగేశ్వరావు, వి కృష్ణమూర్తి, పి శివాంఖానేమ ప్రసార, భారం సుందరావు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రానున్న దీపావళి పండుగ సందర్భంగా దుకాణాదారులు ఎలాంటి అనుమతి లేకుండా మందు గుండు సామాగ్రిని విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎం శివయ్య హెచ్చరించారు. దుకాణాల్లో అక్రమ నిల్వలు ఉన్నట్లు సమాచారం అందడంతో శనివారం పరిశీ లించారు. ప్రతి ఏట మందు గుండు సామాగ్రిని విక్రయిం చుకునే దుకాణాలు, ఫ్యాన్సీ షాపులు తనిఖీ చేశారు.

రూ.16.50 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - చిన్నగంజాం

ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సిసి రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి రూ.16.50 కోట్లతో 99 పనులు మంజూరైనట్లు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. తొలి విడతలో రూ.8.69 కోట్లతో 49 పనులు పూర్తి చేశారు. రెండో విడతలో రూ.7.58 కోట్లతో 50 పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

టైరు పగిలి కారు బోల్తా

ప్రజాశక్తి - పంగులూరు

విజయవాడ నుండి నెల్లూరు వెళుతున్న కారులో నలుగురు ప్రయాణిస్తున్నారు. శుక్రవారం రాత్రి 2.15 గంటలకు ముప్పవరం జాతీయ రహదారి ఫ్లై ఓవర్ ఎక్కే సమయంలో కారు టైర్ బరిష్టయింది. దీంతో కారు బోల్తా పడి చిలకలూరిపేట వెళ్లే రూట్లో పడింది. కారులో ఉన్న ఎం బాబురావు, సిహెచ్ అనిల్ కుమార్ గాయపడ్డారు. హైవే అంబులెన్స్ సిబ్బంది గాయపడిన ఇద్దరిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబుకు తెలిపారు. ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేసినట్లు హైవే అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

పెన్షన్‌దారులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పీసీపల్లి

మండలంలో అనర్హులుగా గుర్తించిన 40 మంది పెన్షన్ దారులు ఈనెల 23, 24, 30, 31 తేదీల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపిడిఒ జి కృష్ణారావు తెలిపారు. గతంలో అనర్హులుగా పెన్షన్ నిలిచిన వారికి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బాపట్ల

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన 216 జాతీయ రహదారి మచ్చావారిపాలెం అండర్ పాస్‌పై శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుందని ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. సైకిల్‌పై వెళు _న్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియ రాలేదని చెప్పారు. సుమారు 35 నుండి 40 యేళ్ళ మధ్యలో ఉంటుందని అన్నారు.

17న జిల్లా యువజనోత్సవాలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు స్టెప్ ప్రకాశం జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు అక్టోబర్ 17న ఒంగోలు క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమ అధికారి పి. శ్రీమన్నారాయణ శనివారం తెలిపారు. యువ కళాకారుల ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవంలో ఈసారి కూడా పలు విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫోక్ డ్యాన్స్ (గ్రూప్), ఫోక్ సాంగ్ (గ్రూప్), ప్రసంగం, పద్యరచన, కథారచన, చిత్రలేఖనం, శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణల వంటి విభాగాలలో పోటీలు జరుపుతున్నట్లు తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత అక్టోబర్ 15లోపు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాల కోసం కార్యాలయ పని వేళల్లో 95734 64848, 91828 91095 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

విద్యతో పాటు ఆరోగ్యం ప్రధానం

ప్రజాశక్తి-చీమకుర్తి

విద్యార్థికి విద్యతో పాటు ఆరోగ్యం ప్రధానమైందని జేవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ పేర్కొన్నారు. శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా వైద్య నిపుణులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి బాలిక చదువుకోవడాన్ని హక్కుగా భావించాలని, దానికి ఆటంకం ఏర్పడితే పెద్దల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్య ఇప్పుడులు డాక్టర్ వై.ప్రశాంతి, డాక్టర్ బి.లక్ష్మీ శారద సేఫ్ హాండ్స్ టెక్నో వారి సహకారంతో 250 మంది విద్యార్థులకు రక్త శాతం, రక్త వర్గీకరణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలవాది రమేష్, కళాశాల ప్రిన్సిపల్ ఫ్లారెన్స్, స్టాఫ్ నర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రజలను హెచ్చరించారు. నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవగాహన క్యాంపెయిన్‌లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ యూపీఐ పేమెంట్స్‌లో జరిగే మోసాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యూపీఐ పేమెంట్స్ పేరుతో జరగుతున్న సైబర్ మోసాల గురించి ప్రజలు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ అధికారులు తమ పరిధిలోని మార్కెట్లలో, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని లేదా మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య కొనసాగాలి

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-మార్కాపురం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రభుత్వ రంగంలో మాత్రమే వైద్య విద్య, ప్రజారోగ్య వ్యవస్థ కొనసాగాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్కాపురంలోని ప్రెస్‌క్లబ్‌లో జెవివి జిల్లా అధ్యక్షులు యు వెంకట్రావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లక్ష్మణరావు పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆరోగ్య హక్కులకు, పేద ప్రజల వైద్యానికి హామీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలతోనే సాధ్యమని చెప్పారు. గతంలో మంజూరైన 17 మెడికల్ కాలేజీల నుంచి మార్కాపురం మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని 10 మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చర్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఎఐటియుసి నాయకులు అందే నాసరయ్య మాట్లాడుతూ వెనుకబడిన ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు ఉచిత ఆరోగ్యం అందించేందుకు మంజూరైన మెడికల్ కాలేజీ ప్రభుత్వ రంగంలోనే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఒద్దుల వీరారెడ్డి, సిఐటియు నాయకులు డికెఎం రఫి, జెవివి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ జయప్రకాష్, పి.స్వరూపారెడ్డి ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.సీతారామశాస్త్రి తదితరులు మాట్లాడారు. ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి రఫీ, ఎన్‌జిఓ నాయకులు యక్కంటి రమేష్‌రెడ్డి, బి శరత్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదయగిరి వెంకట్రావు, జి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, గుండాల ముక్తేశ్వరరావు, ఎన్ చంద్రశేఖరయ్య, ఎన్ వెంకటేష్, షేక్ ఖాజా హుస్సేన్, షేక్ బషీరున్నీసా బేగం, బి శ్రీరాములు, వై పాపయ్య, సిఐటియు నాయకులు పి రూబెన్, రైతు సంఘం నాయకులు జి రాజశేఖర్‌రెడ్డి, కె సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మా బాలనాగయ్య, పోస్టల్ యూనియన్ నాయకులు సిహెచ్ చెన్నకేశవులు, మున్సిపల్ నాయకులు కె సుబ్బరాయుడు, మెడికల్ రెప్ యూనియన్ నాయకులు పి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ - జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

క్రీడల్లో మాదిరిగానే మన దైనందిన జీవితంలోను గెలుపు లక్ష్యంగా పోటీతత్వంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఏడో రాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి ఎంపిక పోటీలు శనివారం స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మొదలయ్యాయి. రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపిక పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి వెలిగించి ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. క్రీడా పోటీల ప్రారంభ సూచికగా జాతీయ జెండాను కలెక్టర్ ఎగరవేయగా, రెవెన్యూ అసోసియేషన్ జెండాను సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు ఎగరవేశారు. తదుపరి వాలీబాల్ క్రీడను సర్వీస్ చేసి ప్రారంభించారు. అలాగే కబడ్డీ, కుర్చీలాట, చదరంగం, క్యారం బోర్డ్ క్రీడలను ప్రారంభిస్తూ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు బాపట్లలో గొప్ప అవకాశాలు కల్పిస్తామని ప్రోత్సహించారు. అనంతపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడల్లో బాపట్ల జిల్లా విజయం సాధించాలని కలెక్టర్ చెప్పారు. అన్ని క్రీడల్లో బాపట్ల జిల్లాకు అధికంగా పతకాలు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల,చీరాల, రేపల్లే ఆర్డిఓలు పి గ్లోరియా, టి.చంద్రశేఖర్, రామలక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం నాగేశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ,జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ సురేష్ బాబు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె పాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్టీ సమస్యను పరిష్కరిస్తా

ఫ్యాక్టరీ యజమానులకు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ

ప్రజాశక్తి-చీమకుర్తి


మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేస్తున్న గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు

గ్రానైట్ సీనరేజీ వసూలు ఏఎంఆర్ ప్రైవేటు సంస్థకు అప్పగించడం వలన వచ్చిన సమస్యను సోమవారం సాయంత్రంలోగా పరిష్కరిస్తానని రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గత 12 రోజులుగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు సమ్మె చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే. రాష్ట్ర ప్రభుత్వం సీనరీ వసూలు ఏఎంఆర్ సంస్థకు అప్పగించడం, సీనరేజీ పెంపు నెలకు ఒక బ్లేడుకు రూ.27 వేల నుంచి రూ.35 వేలకు పెరిగిన సంగతి తెలిసిందే. ఫ్యాక్టరీ యజమానులు ఈనెల 1వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్లి తమ నిరసనను కొనసాగిస్తున్నారు. దీనివలన పనిచేస్తున్న కార్మికులు ,ఉద్యోగులలో దాదాపు 80 శాతం మంది తమ స్వగ్రామాలకు తరలి వెళ్లారు. పని లేక, ఫ్యాక్టరీలు పనిచేయక ఇటు కార్మికులు అటు యజమానులు తీవ్ర నష్టాల్లోకి కూరుకు పోయారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ యజమానులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా వీరాంజనేయులు కలిసి సమస్యను విన్నవించుకున్నారు. తమ సంక్షోభాన్ని పరిష్కరించాలని విన్నవించుకున్నారు. మంత్రి డోల వీరాంజనేయులు స్పందించి రాష్ట్ర భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో ఫోన్లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. స్పందించిన మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఫ్యాక్టరీ అసోసియేషన్ నాయకులను తక్షణం తనను కలవమని ఆదేశించడంతో ఫ్యాక్టరీ అసోసియేషన్ నాయకులు విజయవాడలో మంత్రి కొల్లు రవీంద్రను శనివారం కలిశారు. గ్రానైట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను, ఫ్యాక్టరీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను, మంత్రి రవీంద్ర సావధానంగా విన్నారు. స్నేహపూర్వకమైన వాతావరణంలో ఆయన ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడారు. సమస్యను ఇన్నాళ్లు తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదని, సమ్మెకు వెళ్లాల్సిన అవసరం ఏముందని, అసలు సమస్యపై ఆయన పూర్తిస్థాయిలో వాకబు చేశారు. గ్రానైట్ పరిశ్రమను, చిన్న తరహా పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం సాయంత్రంలోగా ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధులతో, మైనింగ్ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని ఫ్యాక్టరీ యజమానులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యజమానులు మంత్రి కొల్లు రవీంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, లగడపాటి శ్రీనివాసరావు, మలినేని వెంకటేశ్వర్లు, చలపతిరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

వర్షాలతో రైతుల్లో ఆందోళన

బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ మొదలు కొని రబీలో కూడా రైతులు వర్షాల ప్రభావంతో పంటలను నష్టపోతున్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పశ్చిమ ప్రాంతంలోని పంటపొలాలకు ఈ వర్షాల వలన కొంత మేలు జరిగే అవకాశం ఉన్నప్పటికి వరుసగా కురుస్తున్న వర్షాల వలన పంటలకు నష్టం వాటిల్లుతుంది. దీంతో పాటు భారీవర్షాల కారణంగా వచ్చే వరదనీరు వేగంగా బయటకు వెళ్ళే డ్రయినేజి వ్యవస్థ బాపట్ల జిల్లా తీరప్రాంతంలో లేకపోవడంతో చేతికి అందివచ్చే సమయంలో వరదల తాకిడికి రైతులు తమ పంటలను నష్టపోవడం జరుగుతుంది. ప్రభుత్వాలు మారినా రైతుల సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. రైతులు ఎంతగా నష్టపోతున్నా వారిని ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నాలను ప్రభుత్వాలు చేయడం లేదు.



ప్రధానం గా వరిసాగు చేసిన రైతులు పలుకా రణాలతో పంటను నష్టపోతున్నారు. బాపట్ల జిల్లాలో కొమ్మమూరు కాలువ కింద ఈ ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పైరు వరుసగా కురిసిన వర్షాల కారణంగా దెబ్బతింది. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో నకిలీ వరి విత్తనాల కారణంగా రైతులు పంట చేతికంది వచ్చేదశలో పంటను నష్టపోతున్నారు. కొల్లూరు మండలంలోని రైతులు కొనుగోలు చేసిన వరి విత్తనాలు నకిలీవి కావడంతో రైతులు ఎకరాకు 5 క్వింటాళ్ళు పైగా పంటనష్టపోయే పరిస్థితి తలెత్తింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నకిలీ విత్తనాలు, పురుగుమందుల కంపెనీలపై కఠినచర్యలు తీసుకోని కారణంగా అంతిమంగా రైతులు కష్ట, నష్టాల పాలవుతున్నారు. జిల్లాలోని వేటపాలెం మండలంలో అక్కాయిపాలెం ఎత్తిపోతల పథకం కింద రైతులు సాగు చేసిన వరి పైరు అంతుపట్టని కారణాలతో ఎండిపోతుంది. ఈ మండల పరిధి గ్రామాల్లో రైతులు ముందుగా నెల రోజుల క్రితం రైతులందరూ వరి ఎదబెట్టారు. నెల తరువాత ఆ పొలాలు ఎండిపోయాయి. మరలా పొలం దున్ని దూర ప్రాంతాల నుంచి వరి నారు తీసుకొని వచ్చి మరల నాట్లు వేశారు. ఆ పైరు కూడా ఎండిపోతుంది. ఎందువలన ఎండిపోతున్నాయో అర్థంకాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రైతులు ఎకరాలకు రూ 20 వేల వరకు నష్టపోయారు.

ఉచిత ఇసుక పాలసి అటకెక్కింది. అధికారం అండగా ఇసుక యథేచ్ఛగా అక్రమ మార్గాల్లో తరలిపోతోంది. బాపట్ల జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో పేరుకు నాలుగు ఇసుక రీచ్‌లను గుర్తించారు. రీచ్ నుంచి ఇసుక తీసారు కానీ, ఇసుక అవసరం అయిన సామాన్యులు నానా తంటాలు పడి ఇసుక కొనుక్కుంటున్నారు. ఇది మినహా, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ఎక్కడ కూడా అధికారిక ఇసుక రీచ్‌లు లేకపోవడం ఇసుక అక్రమార్కులకు వరం అయింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ తరలింపులకు పాల్పడిన వారు ఇప్పుడు అధికార పార్టీలో చేరి ప్రజాప్రతినిధుల సహకారంతో, తెలుగు తమ్ముళ్ళతో చేరి పోయి ఇసుక ద్వారా అక్రమార్జన చేపట్టారు. సముద్రతీరంతో పాటు, కృష్ణానదీ పరివాహక ప్రాంతం అంతటా యథేచ్ఛగా ఇసుక అక్రమ తరలింపులు జరుగుతున్నాయి. జెసిబిలు, టిప్పర్లతో పట్టపగలు ఇసుక తరలిపోతున్నా అధికారులు చర్యలు తీసుకోలేని నిస్సహాయ పరిస్థితి నెలకొంది.

రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలు కూడా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల వారీగా రేషన్ బియ్యం అమ్మకాల్లో ఆరితేరిన వారు రంగంలోకి దిగారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎలా అయితే రేషన్ బియ్యం అమ్మకాలు జరిపారో దానిని మించిన రీతిలో అదే తీరున జోరుగా రేషన్ దందా సాగుతుంది. ప్రతినెలా క్రమం తప్పకుండా వచ్చే ఆదాయంగా ఉన్న రేషన్ బియ్యం దందాను అధికార పార్టీ నేతలెవరు కూడా వదులుకునేందుకు ఇష్టపడడం లేదు. నెలకు ఇంత అని మామూళ్ళు నిర్ణయించి మరీ దందా కొనసాగిస్తున్నారు. గతంలో రేషన్ దందా జరుపుతున్న వారిపై అప్పుడప్పుడు అధికారులు దాడులు జరిపేవారు. ఇప్పుడు అవికూడా లేవు. పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు విలేఖరులకు కూడా నెల మామూళ్ళు ఇస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ అమ్మకాలు జరుపుతున్నారు.

బాపట్ల జిల్లాలో దేవాదాయ శాఖకు చెందిన భూములు ఎప్పటి నుంచో ఆక్రమణలకు గురి అవుతూ వస్తున్నాయి. ఇలాంటివి వెలుగు చూసినప్పుడు నామమాత్రపు చర్యలు తప్ప సదరు భూముల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు శూన్యం. దేవాదాయశాఖ భూముల పరిరక్షణ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించడం చర్యలు అంటూ చెప్పడం తప్ప, దేవాదాయ శాఖకు చెందిన భూములు, ఆస్తుల వివరాలను మండలాల వారీగా జాబితాలు కూడా లేని పరిస్థితి ఉంది.

పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లా అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయినట్లు చెప్పడమే తప్ప నిధులు విడుదల అవుతున్న పరిస్థితి లేదు. రూ.97 కోట్లతో సూర్యలంక బీచ్ పనులు చేపట్టనున్నట్లు ఏడాదిన్నర కాలంగా చెబుతున్నారు. అలానే రూ.88.43 కోట్లతో నిజాంపట్నంలో ఆక్వా పార్క్ నిర్మాణం ప్రారంభించినట్లు చెబుతున్నారు. మూడేళ్ళుగా ఆక్వా పార్క్ పనులు అలానే ఉన్నాయి. వాడరేవు నుంచి సూర్యలంక వరకు రహదారి నిర్మాణం కోసం నిధుల కేటాయింపు జరగలేదు.

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా